క్లుప్తంగా

ఘనంగా సుంకులమ్మ జాతర

అలంపూర్‌రూరల్: మండలంలోని ర్యాలంపాడు, సింగారంలో మంగళవారం గ్రామ ప్రజలంతా గ్రామ దేవతలకు పూజలు చేశారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని నైవేద్యాలు సమర్పించారు.

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి



కేటీదొడ్డి: మండల కేంద్రంలోని మంగళవారం సీఆర్‌పీఎఫ్ సభ్యుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బడిబయట పిల్లలను పనిలో పెట్టుకోకుండా బడికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో మదర్స్ కమిటీ సభ్యులు పావని తదితరులు ఉన్నారు.

2న అవగాహన సదస్సు

ధరూరు: మండలంలోని పెద్దపాడులో గురువారం సాయంత్రం అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ప్రధానంగా డయల్ 100 ప్రాముఖ్యత, బాల్య వివాహాల అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పుల్లూరులో కేంద్ర బలగాల కవాతు



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవగాహన కల్పించేందుకు ఐటీబీపీ జవాన్లు మంగళవారం కవాతు నిర్వహించారు. వారి వెంట సీఐ రవి బాబు, ఎస్‌ఐ శ్రీనివాసులు ఉన్నారు. అనంతరం పుల్లూరులో పోలింగ్ బూత్‌ను సీఐ పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రజలకు మనోధైర్యాన్ని నింపేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

బీజేపీ నాయకుల ప్రచారం



అయిజ: మండలంలోని రాజాపురంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ 10 ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భీమ్‌సేన్‌రావు, వెంకటేష్, లక్ష్మణ్, జనార్దన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని మిట్టదొడ్డిలో మంగళవారం బీజేపీ నాయకుడు బల్గెర శివారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను ఎంపీగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగరాజు, చాకలి నర్సింహులు, కోమటి నాగరాజు, హరిహరరెడ్డి, లక్ష్మీరెడ్డి, ఇమ్మానియేలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీపై కేసు నమోదు

మల్దకల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిపై వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్‌ఐ సురేష్‌గౌడ్ తెలియజేశారు. మండలంలోని విఠలాపురానికి చెందిన మాజీ ఎంపీటీసీ షేక్షావలి కొద్దిరోజులుగా మల్దకల్ ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మహిళను ఫోన్‌లో వేధించేవాడు. రోజు రోజుకు వేధింపులు ఎక్కువ కావడంతో జరిగిన విషయాన్ని ఉద్యోగిని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మాజీ ఎంపీటీసీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలియజేశారు.

సెలవుల్లోనైనా మరుగుదొడ్లు నిర్మించండి

రాజోళి: పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నప్పుడైనా మరుగుదొడ్లు నిర్మించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో నేటి వరకు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎస్‌ఎంసీ సమావేశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అడిగినప్పుడు, పాఠశాల పని దినాల్లో నిర్మాణాలు చేసేందుకు ఇబ్బందులు ఉంటాయని చెప్పిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో అక్కడ వాటి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

అయిజ మండలంలో 83 శాతం



జి.గీతిక (10 జీపీఏ) బ్రైట్ స్టార్ హైస్కూల్, అయిజ

అయిజ: మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 983 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాగా వారిలో 816 (83 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో మొత్తం 48 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీహెచ్‌ఎస్ భూంపురం 85 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ చిన్న తాండ్రపాడులో 52 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ (బాలురు) 69 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ (బాలికల) 85 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ మేడికొండ 61 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ పులికల్ 76 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ సింధనూరు 87 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ ఉప్పల 60 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ ఉత్తనూరు 96 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ యాపదిన్నె 95 శాతం ఉత్తీర్ణులయ్యారు.

ఇటిక్యాలలో వంద శాతం ఉత్తీర్ణత



ఇందు (9.8 జీపీఏ) ఇటిక్యాల

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని బీచుపల్లి గురుకుల, ఇటిక్యాల, ఎర్రవల్లి (అయిజ) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఎర్రవల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఇందు 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. బీచుపల్లి గురుకులలో ఆరుగురు, ఎర్రవల్లి కస్తూర్బాలో ఇద్దరు 9.7 జీపీఏను సాధించారు. విద్యార్థులను ఎంఈఓ రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉండవెల్లిలో 85 శాతం ఉత్తీర్ణత

ఉండవెల్లి: మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉండవెల్లి పాఠశాలలో 65 మందిలో 53 మంది, బైరాపురం పాఠశాలలో 8 మందిలో ఏడుగురు, బొంకూరు పాఠశాలలో 30 మందిలో 25 మంది, పుల్లూరు పాఠశాలలో 19 మందిలో 16 మంది, కస్తూర్బా పాఠశాలలో 40 మందిలో 38 మంది, మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో 68 మందిలో 66 మంది, బాలికల గురుకుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. విశ్వశాంతి పాఠశాలలో 59 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 57 మంది ఉత్తీర్ణులయ్యారు.

కస్తూర్బాలో వందశాతం ఉత్తీర్ణత

కేటీదొడ్డి: మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని మొత్తం 275 విద్యార్థులు పరీక్ష రాయగా, 204 మంది పాసైనట్లు ఎంఈఓ సురేష్ తెలిపారు.

‘పది’లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



షేక్ సబ్రీన (9.0జీపీఏ) జెడ్పీహెచ్‌ఎస్, క్యాతూర్



జి.పుష్పలత (9.0 జీపీఏ) జెడ్పీహెచ్‌ఎస్, క్యాతూర్

అలంపూర్: పదో తరగతి వార్షిక ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అత్యధికంగా 9 జీపీఏ సాధించి సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు 127 మంది, బాలురు 81 మంది పరీక్షలు రాయగా, అందులో 208 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో అలంపూర్ మండలంలో 79.69 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 19 మంది పరీక్షలు రాయగా 17 మంది పాస్ అయ్యారు. విద్యార్థి జశ్వంత్ 7.8, బి.కిరణ్, టి.రవి 7.7 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ (బాలికల)లో 36 మంది పరీక్ష రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారు. వేదసాహితి 8.8, అశ్విని 8.7 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ న్యూప్లాట్స్‌లో 18 మంది పరీక్షలు రాయగా 16 మంది పాస్ అయ్యారు. శైలేష్ 9.0, సందీప్ 8.8 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ హరిజనవాడలో 32 మంది పరీక్షలు రాయగా 25 మంది పాసయ్యారు. జెడ్పీహెచ్‌ఎస్ క్యాతూర్‌లో 59 మంది పరీక్షలు రాయగా 53 మంది పాసయ్యారు. షేక్ సబ్రీన్ 9.0, జి.పుష్పలత 9.0 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ లింగనవాయిలో 20 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణులయ్యారు. వసుంధర 9.0, కే.శేఖర్ 8.7 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ బుక్కాపురంలో 37 మంది పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణత సాధించారు. కే.చరణ్ 8.5, ఎస్‌కే మున్నీ 8.0 జీపీఏ సాధించారు. కేజీబీవీ అలంపూర్‌లో 40 మంది పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించారు. రాజేశ్వరి 8.2, వై.శ్రీలేఖ 8.2 జీపీఏ సాధించారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సత్తా చాటారు. గురుదేవ్ హైస్కూల్‌లో 21 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. బి.సంతోష్ 10 జీపీఏ, అమీన తబస్సుమ్ 9.7 జీపీఏ, శారద హై స్కూల్ 17 మంది పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. మాంటిస్సోరి హై స్కూల్‌లో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 81 మంది పాస్ అయ్యారు.

మానవపాడు: కేజీబీవీ పాఠశాలలో 42 మంది విద్యార్థులకు గాను 41మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గీతా, శ్రావణి, శైలజకు 9.7 జీపీఏ వచ్చాయి. మానవపాడు జిల్లా పరిషత్‌లో 87మంది విద్యార్థులకు గాను 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉమాహని 8.7 జీపీఏ సాధించారు. చెన్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శ్రావణి 8.3 జీపీఏ సాధించింది. జల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55మంది విద్యార్థులకు 51మంది ఉత్తీర్ణత సాధించగా, ఇమామ్‌బీ 9.3 జీపీ సాధించింది.

మల్దకల్ : మండలంలోని మొత్తం పది జెడ్పీహెచ్‌ఎస్‌లలో 398మందికి గాను 263మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈఓ కొండారెడ్డి తెలిపారు. మండల టాపర్‌గా అమరవాయి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి విజయకృష్ణ 9.2జీపీఏ సాధించగా, భానుప్రియ 9 జీపీఏ సాధించారు.

ధరూరు: మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ పాఠశాలల్లో మొత్తం 452 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 295 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్‌గా ధరూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌కే.సిరాజ్ 9.2 జీపీఏ సాధించారు. 9.0 జీపీఏ సాధించిన వారిలో ధరూరుకు చెందిన త్రివేణి, ఇందు, జి.పల్లవి (ఉప్పేరు) ఉన్నట్లు ఎంఈఓ సురేష్, ధరూరు జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దిగువన ఉన్న రేవులపల్లి పీజేపీ క్యాంపులో కొనసాగుతున్న జెన్‌కో డీఏవీ పాఠశాలకు చెందిన వైష్ణవి, హర్షవర్ధన్‌రెడ్డి 9.8 జీపీఏ సాధించారు.



గట్టు గురుకుల పాఠశాల

గట్టులో 84.6 శాతం ఉత్తీర్ణత



వైశాలి (9.7జీపీఏ) ఆరగిద్ద



తేజామణి (9.8 జీపీఏ) గురుకుల విద్యార్థిని

గట్టు: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 84.6 శాతం ఉత్తీర్ణతను సాధించారు. మొత్తం 12 పాఠశాల్లో 502 మంది విద్యార్థులకు 422 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆలూరు ఉన్నత పాఠశాలలో 49 మందికి గాను 34 మంది, చాగదోణలో 34 మంది విద్యార్థులకు గాను 32 మంది, గట్టు ఉన్నత పాఠశాలలో 48 మందికి గాను 26 మంది, ఇందువాసిలో 19 మంది గాను 16 మంది, మాచర్లలో 51మందికి గాను 48 మంది, ఆరగిద్దలో 18 మందికి గాను 13 మంది, తప్పెట్లమొర్సులో 35 మందికి గాను 22 మంది, బోయలగూడెంలో 14 మందికి గాను 13 మంది, గొర్లఖాన్‌దొడ్డిలో 28 మందికి గాను 22 మంది, కస్తూర్బాలో 45 మందికి గాను 38 మంది, , గట్టు గురుకులలో 81 మందికి గాను 80 మంది, మానవపాడు గురుకులలో 80 మందికి గాను 78 మంది ఉత్తీర్ణతను సాధించారు. మండల టాపర్లుగా ఆరగిద్దకు చెందిన వైశాలి 9.7, తేజామణి 9.8 జీపీఏ సాధించారు.

గట్టులో విచిత్రం..

మండల కేంద్రమైన గట్టులో పది ఫలితాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. గురుకుల పాఠశాల విద్యార్థులు 98.77 శాతం ఉత్తీర్ణతను సాధించగా, ఇదే గట్టులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాత్రం కేవలం 54.17 శాతం మాత్రమే ఉత్తీర్ణను సాధించారు. అక్కడ సాధ్యమైనది, ఇక్కడెందుకు సాధ్యం కాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



మానస (9.5 జీపీఏ) జెడ్పీహెచ్‌ఎస్ శాంతినగర్



ఝాన్సి (9.3 జీపీఏ) జెడ్పీహెచ్‌ఎస్ శాంతినగర్

శాంతినగర్: వడ్డేపల్లి మండల టాపర్లుగా జెడ్పీ ఉన్నతపాఠశాల శాంతినగర్ విద్యార్థులు పేరు తెచ్చుకున్నారు. శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కె.మానస 9.5 జీపీఏ, ఝాన్సి 9.3 జీపీఏ సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ నరసింహులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ..

వడ్డేపల్లి కేజీబీవీలో 50 మంది విద్యార్థుల్లో 38 మంది విద్యార్థినులు పాసైనట్లు ఎస్‌ఓ పద్మ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో 8.8 జీపీఏ మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ పేర్కొన్నారు.

రాజోళి: రాజోళి జెడ్పీహెచ్‌ఎస్ చెందిన చదివిన విద్యార్థి విద్యార్థి మనోజ్ 9.7 జీపీఏ సాధించాడు. మండల కేంద్రంతో పాటు మాన్‌దొడ్డి, పెద్ద తాండ్రపాడు జెడ్పీహెచ్ పాఠశాలలు, కేజీబీవీ, ఎంపీహెచ్‌ఎస్ ఉర్దూ కలిపి 226 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 175 మంది ఉత్తీర్ణులయ్యారు.



గీత (9.7 జీపీఏ) మానవపాడు



శ్రావణి (9.7 జీపీఏ) మానవపాడు



శైలజ (9.7 జీపీఏ) మానవపాడు



మనోజ్ (9.7 జీపీఏ) రాజోళి జెడ్పీహెచ్‌ఎస్



ఎస్‌కే.సిరాజ్ (9.2 జీపీఏ) ధరూరు



జి.ఇందు, (9.0 జీపీఏ) ధరూరు



త్రివేణి (9.0 జీపీఏ) ధరూరు



వైష్ణవి (9.8 జీపీఏ) ధరూరు



హర్షవర్ధన్‌రెడ్డి (9.8 జీపీఏ) ధరూరు

తహసీల్దార్‌కు రైతుల వినతి



ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని సాసనూలు చెందిన పలువురు రైతులు తమ భూమిని అక్రమంగా ఖాతా మార్పిడి చేశారని మంగళవారం ఎర్రవల్లి తహసీల్దార్ ధరణి షాకు వినతిపత్రం అందించారు. గ్రామంలోని 200 సర్వే నంబర్‌లో 5.10 ఎకరాల భూమిని కర్నూల్‌కు చెందిన వెంకటేశ్వరెడ్డి 80ఏళ్లుగా శిస్తులో ఉన్న రైతులకు ఎలాంటి నోటీసులు అందించకుండా అక్రమంగా ఖాతా మార్పిడి చేయించుకున్నట్లు తెలిపారు. ఎలాగైనా తమ భూమిని తమకు వచ్చేలా చేయాలని రైతులు కోరారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

ధరూరు: బ్యాంకు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు రేవులపల్లి పోలీసులు తెలిపారు. రేవులపల్లికి చెందిన సూరి అలియాస్ సురేంద్ర సోమవారం సాయంత్రం 3 గంటలకు గ్రామంలోని ఇండియన్ బ్యాంకు వెళ్లాడు. పాస్ బుక్ లేకుండా డబ్బులు ఇవ్వాలని అడుగగా, కుదరదని బ్యాంకు క్యాషియర్ తెలిపారు. దీంతో సిబ్బందిపై దురుసుగా వ్యవహరించడంతో పాటు గొడవ పడ్డాడు. అంతటితో ఆగకుండా అసిస్టెంట్ మేనేజర్ పార్వతమ్మతో గొడవ పడడంతో పాటు బూతులు తిట్టి ఆమె విధులకు ఆటంకం కలిగించారు. అసిస్టెంట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆయనను రిమాండుకు తరలించినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు



దంపతులను సన్మానం చేస్తున్న వైద్యసిబ్బంది

మానవపాడు: ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని జిల్లా ప్రోగాం ఆఫీసర్ సయ్యాద్ ఇర్షాద్ అన్నారు. మంగళవారం జాయిని వెంకటేశ్వరచారి ఆప్తాలమిక్ అధికారి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగంలో గుర్తింపు తెచ్చుకుని అంకితభావంతో పని చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరి సోదరభావంతో ఒకే ఆరోగ్యకేంద్రంలో 37ఏళ్ల ఉద్యోగం చేశారని తెలిపారు. ఆయన జీవితకాలంలో దాదాపు 10వేల మందికి కంటిచూపును తెప్పించారని వివరించారు. మెడికల్ ఆఫీసర్ రిజ్వాన తనీవ్ర్, ఎంపీహెచ్ఓ సత్యనారాయణ, సూపర్‌వైజర్ చంద్రన్న, తిరుమల్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం రైతులు జాగ్రత్తలు పాటించాలి



షాబాద్‌లో రైతులకు సూచనలు చేస్తున్న అధికారి రాజశేఖర్

ఎర్రవల్లిచౌరస్తా: ఆయిల్‌పాం తోటలను సాగు చేస్తున్న రైతులు వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని అలంపూర్ డివిజన్ హార్టికల్చర్ అధికారి రాజశేఖర్ సూచించారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని షాబాద్‌లో రైతు బాలకృష్ణారెడ్డి సాగు చేసిన ఆయిల్‌పాం తోటను సందర్శించి గెలల కత్తిరింపును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా వేసిన ఆయిల్‌పాం తోటలతో పాటు ఎదిగిన మొక్కలను కాపాడుకుంటూ మంచి దిగుబడి సాధించేందుకు రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. మూడేళ్ల లోపు మొక్కలకు చుట్టూ మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చిరొట్టి ఎరువుగా వేసుకోవాలన్నారు. పూత దశకు రాగానే చిన్న ముక్కలుగా కోసి పాదులో వేయాలన్నారు. వేసవిలో చిన్న మొక్కకు 150–165 లీటర్లు, ఎదిగిన మొక్కలకు 250–330 లీటర్ల నీటిని ప్రతి రోజు అందించాలన్నారు. అంతర పంటలను సాగుచేస్తే సిఫార్సు మేరకు నీటిని తప్పనిసరిగా అందించాలన్నారు. అవసరం మేరకు మాత్రమే ఎండిన, విరిగిన ఆకులను మాత్రమే మొక్క నుంచి తొలగించాలన్నారు. సిఫార్సు పద్ధతిలో మాత్రమే పోషకాలను అందించాలన్నారు. గెలలను కోసిన తర్వాత నరికి ముక్కలు చేసిన ఆయిల్‌పాం ఆకులను, మగపూత గుత్తులను పాదుల్లో మల్చింగ్ వేయాలన్నారు. పక్వానికి వచ్చిన గెలలను కోయడానికి అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కత్తిరించాలని తెలిపారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే స్థానిక అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, రైతులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలి



బుక్‌లెట్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

గద్వాల అర్బన్: బీజేపీకి లోపాయికారి మద్దతు ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఓడించి లౌకిక కూటమీ అయిన ఇండియా కూమటిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ పరిధిలో ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని ఆశీర్వాదించాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వీవీ నర్సింహ, ఉప్పేరు నర్సింహ, మోష, వెంకటన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా దర్గా ఉత్సవాలు



దర్గాలో భక్తుల సందడి

ధరూరు: శ్రీ దర్వేశ్ ఖాద్రీ సాహెబ్ ఉర్సు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి 10 గంటలకు గంధం ఊరేగించారు. మంగళవారం సాయంత్రం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఉత్సవాలకు జిల్లా నలుమూలలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు సమర్పించుకున్నారు. హిందూ, ముస్లింలు కలిసి నిర్వహించునే ఈ ఉత్సవాలు ఆద్యాంతం భక్తిశ్రద్ధలతో సాగాయి. రాత్రి పొద్దు పోయే వరకు భక్తులు ప్రార్థనలు చేశారు. బుధవారం సద్ది ఉర్సు ఉంటుందని, సాయంత్రంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ



నందిన్నె చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

కేటీదొడ్డి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. మంగళవారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్ పోస్టువద్ద సీఐ లక్ష్మణ్‌గౌడ్, సిబ్బంది ఆధ్వర్యంలోని తనిఖీ చేశారు. కర్ణాటక నుంచి తెలంగాణలోకి మద్యం, లిక్కర్, డబ్బులు రాకుండా అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చక్రవర్తి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జబ్బార్

అలంపూర్: వృద్ధులు, దివ్యాంగులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ జబ్బార్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వృద్ధులు, దివ్యాంగులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎన్నికల అధికారి రమేష్ బాబు, సీడీపీఓ సుజాత, డీఆర్‌డీఓ డీపీఎం రూతమ్మ, ఏపీఎం ప్రవీణ, సీసీలు, వీఓఏలు, అంగన్‌వాడీ టీచర్లు, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజలు ప్రలోబాలకు లోనుకాకుండా నచ్చిన వారికి ఓటెయ్యాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్న వారికి కోసం ప్రత్యేక వీల్ చైర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించి ఎన్నికల్లో పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

మేడే కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

గద్వాల అర్బన్: అమెరికా దేశం చికాగో నగరంలో కార్మిక వర్గం వీరోచితంగా పోరాటం చేసి, 8గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు అని, ఆ రోజునే ప్రపంచ కార్మిక దినోత్సవంగా నిర్వహిస్తారని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కార్తిక్ తెలిపారు. వీరుల పోరాటాన్ని తగ్గించి మేడేను అస్తిపరిచేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో మేడేకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో అంజి, రంగస్వామి, జమ్మన్న, రాము, నర్సింహులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీకి యత్నం



కేంద్రంలో నేలపై పడిన గుడ్లు

గట్టు: మండల కేంద్రంలో సంతబజారు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు తాళాలను విరగొట్టి దొంగతనానికి ప్రయత్నించారు. వివరాల్లోకి వెళితే.. సంత బజారు చావిడి వద్ద 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అంగన్‌వాడీ టీచర్ వెంకట్రావమ్మ కేంద్రానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే గుర్తు తెలియని వ్యక్తులు తలుపులకు ఉన్న తాళాన్ని విరగొట్టి, గుడ్లను, రికార్డులను, చిన్నారుల బరువు కొలిచే యంత్రాన్ని నేలపై చిందర వందరగా పడేశారు. స్టోర్ రూంకు ఉన్న తాళాన్ని విరగొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెంకట్రావమ్మ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.